కోర్టుకేసులు పెరిగిపోతున్నాయని గ్రామ, వార్డు సచివాలయం డైరెక్టర్ వివిధ జిల్లాల కలెక్టర్లకు, శాఖాధిపతులకు అప్రమత్తంగా ఉండాలని, నెలవారీ కేసుల నివేదికలు తయారు చేయమని ఆదేశాలు ఇచ్చారు. అయితే అసలుగతంలో ఎన్నడూలేని విధంగా ఇలాకేసులు,కోర్టుధిక్కరణలు ఎందుకు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కోర్టు కేసులకే పరిమితమైతే ఇకపాలన ఎలాసాగుతుంది. పాలకుల వివాదాస్పద నిర్ణయాలు, చట్ట విరుద్ధ జి.ఓ.లు బకాయిల చెల్లింపులో ఉదాసీనత వల్లే ఈ దురదృష్టకర పరిస్థితి వచ్చింది.ఈ కోర్టు కేసుల ఖర్చే తడిసి మోపెడు అయ్యేలా ఉంది? ఐ.ఎ.ఎస్ క్యాడర్ ఉన్నతాధికారులు ఈదుస్థితికి బాధ్యత వహించాలి. పనికిమాలిన సలహాదారులచట్టవిరుద్ధ మౌఖికఆదేశాలను పాటిస్తేఇలాంటి దుష్పరిణామాలేవస్తాయి.ఇది బాధ్యతారాహిత్య పాలనకు పరాకాష్ట.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### భాషా పండితులకు న్యాయం చేయండి

త్వరలోరానున్న పదోన్నతుల షెడ్యూల్డులో పండితులకు న్యాయంచేసి, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలి. వెంటనే స్కూల్ అసిస్టెంట్ హోదాకల్పించాలి.ఉన్నత పాఠశాలల్లో చేస్తున్న వెట్టిచాకిరి నిలువరించాలి. దశాబ్దాల పోరాటానికి చరమగీతం పాడాలి. అధికారులుచిత్తశుద్ధితో న్యాయం చేయాలి.మాతృభాషబోధకుల నిరాశనిస్పృహలను తొలగించాలి.

-యాడవరం చంద్రకాంత్ గౌడ్, సిద్ధిపేట

### కాటారంని డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

జయశంకర్, భూపాలపల్లిజిల్లాలో కాటారం మండలాన్ని డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం తక్షణమేప్రకటించాలి.గతంలో కాటారం కరీంనగర్‌జిల్లాలో,మంథని డివిజన్‌లోఉండేది.కొత్త జిల్లాల ఏర్పాటువల్ల కాటారం జయశంకర్‌భూపాలపల్లి జిల్లాకిరావడం జరిగింది.కాటారం ప్రస్తుతం వ్యాపార, వాణిజ్య,విద్యా కేంద్రంగా పేరుగాంచినది. చుట్టుపక్కల మండలాలు అయిన మహాముత్తారం,మల్లహర్,పలిమెల, మహదేవ్‌పూర్‌తో పాటు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన, త్రివేని సంగమం అయిన కాళేశ్వరం కూడా ఈప్రాంతంలోనే ఉన్నది.నిత్యం కాటారంగుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి.మంథని, పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల, చెన్నూర్‌తోపాటు మహారాష్ట్రలోని గడ్చిరోలి, సిరోంచ నాగ్పూర్ తదితర ప్రాంతాలు, ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క,సారలమ్మ జాతరకు వెళ్లడానికి ఇక్కడి నుండేవెళ్లుతారు.ఇక్కడ అన్నిప్రభుత్వ కార్యాలయాలున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### గాయాలు మానలేదు!

ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు జగన్‌కు అండగా ఉండాలని ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డి సెలవిచ్చారు.అయితే ప్రభుత్వ వైద్యులు డా.సుధాకర్ నుంచి ఈ రోజువరకు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు ఎంతో మంది వివక్షకు గురవుతున్నారు. వేధింపులు భరించలేకపోతున్నారు. పాలకపార్టీ నేతల ఒత్తిళ్లకు ఆత్మహత్యలు కూడా చేసుకున్న ఉదంతాలు ఉన్నాయి. అలాగే మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులతోపాటు వారుకూడా వేతనాలు సరైన సమయానికి రాక, బకాయిల చెల్లింపు జరగక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడంవలన ఎక్కువగా నష్టపోతున్నది.ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలే. వారికి ఉద్దేశించిన అనేక సంక్షేమ పథకాలు అటకెక్కించారు. మరి ఇంకా జగన్‌కు అండగా ఎందుకు ఉండాలో ప్రతి ఒక్క దళితుడు సమీక్షించుకోవాలి.

-జి.భారతీదేవి, కృష్ణాజిల్లా

### విద్యుత్ కోతలతో రైతులు విలవిల!

నిరాటంకంగా వ్యవసాయానికి విద్యుత్ అంటూ ముఖ్యమంత్రి చెబుతున్నది వాస్తవం కాదు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంతోసహా రాష్ట్రంలో తొమ్మిది గంటలు నిరాటంకంగా ఇవ్వవలసిన విద్యుత్ కనీసం ఆరు గంటలు కూడా ఇవ్వడం లేదు. తగినంత నీరు అందక పైరులు ఎండిపోతున్నాయి. పాలకులు అసత్య ప్రకటనలు మాని రైతులకు రోజుకు తొమ్మిది గంటలు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలి. లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

ఈమధ్య పసిపిల్లల నుంచి టీనేజర్ల వరకు చాలా మంది ద్విచక్రమోటారు వాహనాలు,కార్లు నడుపుతూ దర్శనమిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించడం శోచనీయం. డ్రైవింగ్ లైసెన్సులకు నిర్దిష్ట నిబంధనలున్నా వాటన్నింటిని తుంగలో తొక్కి వాహనాలు నడుపుతుంటె చూస్తున్న మనకే భయమేస్తోంది. కొందరు హోదా కోసం, ఇంకొందరు సరదా కోసం ఈ సాహసాలకు ఒడిగడుతున్నారు. మోపెడ్లు, బైకులు, స్కూటీలే కాకుండా కార్లను కూడా చిన్న పిల్లలు దర్జాగా నడిపేస్తున్నారు. నగరాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా గ్రామాల్లో కూడా ఈ సంస్కృతి నానాటికీ పెరుగుతోంది. చిన్న పిల్లల చేత డ్రైవింగ్ చేయించడం వల్ల వారేగాక, రోడు మీద నడిచేవారు కూడా ప్రమాదాలకు గురయ్యే ఆస్కారముంది. ఇది ఆయా పిల్లల తల్లిదండ్రులకు చెలగాటం కావచ్చు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# త్రిపుర ఓటర్ల తీర్పు లెఫ్టా, రైటా?

**పొత్తుల సమీకరణాలతో బిజెపిని అడ్డుకోవచ్చని సిపిఐ(ఎం) భావిస్తుండగా, సిపిఐ(ఎం) కాంగ్రెస్ కూటమి ప్రత్యేక గిరిజన రాష్ట్రంకోరుతున్న తిప్రామోతాతో పొత్తు పెట్టుకుంటే గిరిజనేతర ప్రాంతాల్లో తమకు లాభంచేకూరుతుందని బిజెపి అంచనా వేస్తోంది. కేరళవంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో ముఖా ముఖి తలపడుతున్న సిపిఐ(ఎం) త్రిపురలో పొత్తుపెట్టుకోవడాన్ని రాజకీయ అవకాశవాదంగా ప్రజల ముందుకు బిజెపి తీసుకెళ్తుంది. మరోవైపు తృణమూల్ పార్టీ విడిగాపోటీ చేస్తుండడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే జరగనున్న త్రిపుర ఎన్నికల తీర్పు దేశ రాజకీయాల్లో ప్రధానంగా బిజెపి వ్యతిరేక పొత్తుల సమీకరణాలకు నాంది పలికే అవకాశాలున్నాయి.**



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

దేశంలో తొమ్మిది రాష్ట్రాల్లో ఈ యేడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2024 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల ముందు జరిగే ఈ రాష్ట్రాల ఎన్నికలు ఎంతో కీలకమైనవి. రెండుసార్లు వరుసగా అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వానికి సెమీఫైనల్సే అని చెప్పవచ్చు. అందుకే బిజెపికి ఈ ఎన్నికలు పెను సవాలు విసురుతున్నాయి. తొలుతగా ఫిబ్రవరిలో ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్‌లో ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. భారతీయ జనతాపార్టీ 2014లో ఢిల్లీ పీటం ఎక్కాక ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేయడంలో సఫలమయింది. త్రిపుర ఎన్నికలు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లతోపాటు సిపిఐ(ఎం)కు అగ్నిపరీక్ష లాంటివి. 2018 వరకు సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీల మధ్యే పోటీ ఉండే త్రిపురలో బిజెపి అనూహ్యంగా అందలమెక్కింది. కేంద్రంలో మోడీప్రభుత్వం అధికారం చేపట్టాక ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేయాలని భావించిన బిజెపి క్షేత్రస్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్, దాని అనుబంధ సంఘాల సహాయసహకారాలతో చురుకైన పాత్ర పోషించింది. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 1.5శాతం ఓట్లే సాధించిన బిజెపి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 44.4 ఓట్ల శాతంతో 36 సీట్లు సాధించి 25సంవత్సరాలు నిరాటంకంగా పాలిస్తున్నమాణిక్ సర్కార్ నేతృత్వంలోని సిపిఐ(ఎం) ప్రభుత్వం కోటలను బద్దలు కొట్టింది.రాష్ట్రచరిత్రలో 35సంవత్సరాలు అధికారంలో ఉన్న సిపిఐ(ఎం) 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 51.7 శాతం ఓట్లతో 49 సీట్లు సాధించగా, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 33సీట్లు కోల్పోయి 16 స్థానాలకే పరిమితం అయింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ 43.6 శాతం ఓట్లు పొందింది. రాష్ట్రంలో బిజెపిఉనికి ప్రారంభమయ్యాక తీవ్రంగా నష్టపోయింది కాంగ్రెస్ పార్టీయే. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 36.5 శాతం ఓట్లతో పది స్థానాలు సాధించిన కాంగ్రెస్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 7.4 శాతం ఓట్లు మాత్రమే పొంది ఒక్క సీటు కూడా సాధించలేదు.2015 తర్వాత రాష్ట్రంలో బిజెపి ప్రభావం ప్రారంభంతో అధికార సిపిఐ(ఎం)కు ప్రత్యామ్నాయం బిజెపియే అనే వాతావరణం ఏర్పడింది. 2018 ఎన్నికల ముందు కాంగ్రెస్ నుండి బిజెపిలోకి పెద్దఎత్తున వలసలు జరిగాయి.నిరాటంకంగా పాలిస్తున్న మాణిక్ సర్కార్‌పై ఉండే ప్రభుత్వ వ్యతిరేక ఓటును బిజెపి అందిపుచ్చుకొని అధికారం చేపట్టింది. వామపక్షాలతో సైద్ధాంతిక వైరుధ్యం ఉన్న బిజెపి సిపిఐ(ఎం) పార్టీలు ముఖాముఖి తలపడ్డ రాష్ట్రం త్రిపురయే. దేశవ్యాప్తంగా వామపక్షాలకు పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర, రాష్ట్రాలలో బలముంది. పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం బిజెపితో తృణమూల్ పార్టీ తలపడుతుండగా, కేరళలో బిజెపి బలం నామమాత్రమే. మూడవ రాష్ట్రమైన త్రిపురలో మాత్రం ఈ రెండుపార్టీల మధ్య ముఖాముఖి పోరు ఉండడంతో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలపై దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొని ఉంది. దేశవ్యాప్తంగా ఎదుగుతున్న బిజెపిని అడ్డుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న వామపక్షాలు సొంత బలమున్న త్రిపుర నుండి బిజెపి పతనాన్ని శాసిస్తామనే విశ్వాసంతో అడుగులేస్తున్నాయి. బిప్లబ్ కుమార్ దేబ్ నేతృత్వంలో 2018లో బిజెపి అధికారం చేపట్టాక బిజెపి, సిపిఐ(ఎం) పార్టీల మధ్యరాష్ట్రంలో పెద్దఎత్తున హింసాత్మక ఘటనలు జరిగాయి. బెంగాలీలు అధికంగా ఉండే ఈరాష్ట్రంలో 2020 తర్వాత పశ్చిమ బెంగాల్‌లో పాలకపక్షమైన తృణమూల్ కాంగ్రెస్ ప్రభావం కూడా అధికంగానే ఉంది. సంస్థాగతంగా బలపడేందుకు బిజెపి 2021లో జరిగిన స్థానిక ఎన్నికలను సద్వినియోగించుకొని భారీ విజయాన్ని సాధించింది. స్థానిక ఎన్నికల్లో బిజెపి 59 శాతం ఓట్లను సిపిఐ(ఎం) 18 శాతంఓట్లు సాధించగా తృణమూల్ కాంగ్రెస్ 16 శాతం ఓట్లు సాధించి ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న సంకేతాలను



ఇచ్చింది. బిప్లబ్ కుమార్ దేబ్ ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించడంతోపాటు ఆయన తరుచు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఆయన పదవికి ఎసరు తెచ్చాయి. నాలుగు సంవత్సరాలు పాలించిన బిప్లబ్ కుమార్ దేబ్ నేతృత్వంలో జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి బిజెపి అధిష్టానం చర్యలకు ఉపక్రమించింది. ఆర్‌ఎస్‌ఎస్ బీజాలున్న బిప్లబ్ కుమార్ దేబ్ స్థానంలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరిన మాణిక్ సాహానుపార్టీ 2022 మే నెలలో ముఖ్యమంత్రిగా చేసింది. సంవత్సరంలోపు ఎన్నికలున్న సమయంలో ముఖ్యమంత్రి మార్పు బిజెపికి ఎటువంటి ప్రయోజనం చేకూరుస్తుందో చూడాలి. 2013 ఎన్నికల ప్రచారంలో ఏడవ పే కమిషన్ ఏర్పాటు, ఉద్యోగాల కల్పన, ఉచిత స్మార్ట్‌ఫోన్ల పంపిణీ, మహిళలకు డిగ్రీవరకు ఉచిత విద్యవంటి హామీలను ఇచ్చిన బిజెపి ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోవడం ఆ పార్టీకి నష్టం చేకూర్చవచ్చు. కాంగ్రెస్ నుండి భారీగా వలసలు వచ్చిన నేతలకు బిజెపి సైద్ధాంతికతో వైరుధ్యాలు, పార్టీలో అంతర్గత అసమ్మతి పెద్దఎత్తున ఉండడం బిజెపికి ప్రతికూలతలు. ఈ ఐదేళ్లలో బిజెపి సంస్థాగతంగా పటిష్టమవడం ఆ పార్టీకి ప్రత్యేకమైన బలం. క్షేత్రస్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్ బలపడడం బిజెపికి అదనపు బలం. ఇక ప్రతిపక్ష పార్టీల స్థితిగతులను పరిశీలిస్తే ప్రజాబలం గల మాణిక్ సర్కార్ నాయకత్వం సిపిఐ (ఎం)పార్టీకి ప్రత్యేక బలం. సెక్యులర్ సిద్ధాంతానికి కట్టుబడడం,సంస్థాగతంగా బలంగా ఉండడం సిపిఐ(ఎం)కు అదనపుబలం. గతంలో మాణిక్ సర్కార్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఆ పార్టీకి తోడ్పడుతాయి. పాతికేళ్ల సిపిఐ(ఎం) పాలనలో రాష్ట్రం మౌలిక సదుపాయాల కల్పనలో పేదరిక నిర్మూలనలో వెనుకబడిపోయిందనే విమర్శ ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో, 2021స్థానిక ఎన్నికల్లో సిపిఐ(ఎం) వరుసగా పరాజయాల ప్రభావం పార్టీ కేడర్‌పై పడింది. బెంగాలీయుల బలంతో రాష్ట్రంలో రాజకీయ ప్రవేశం చేసిన తృణమూల్ కాంగ్రెస్‌తో సిపిఐ(ఎం)కు నష్టం చేకూరే అవకాశాలున్నాయి. జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రస్తుతం సంస్థాగతంగా బలహీనపడింది. పెద్దనాయకుల మొదలుకొని కిందిస్థాయి కార్యకర్తలు పార్టీని వీడడంతో అభ్యర్థులను కూడా వెతుక్కోవాల్సిన పరిస్థితిలో ఆపార్టీ ఉంది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ప్రత్యేక ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నేతల వలసలు, ఓటు బ్యాంకు మొత్తం వైఎస్‌ఆర్‌సిపికి బదలీ కావడంతో కాంగ్రెస్ ఎపిలో నష్టపోయిన పరిస్థితే ఇప్పుడు త్రిపురలో కూడా నెలకొంది. రాష్ట్రంలోని మైనార్టీఓట్లపైనే కాంగ్రెస్ పెద్దఎత్తున ఆశలు పెట్టుకుంది. నూతనంగా రంగప్రవేశం చేసిన తృణమూల్ కాంగ్రెస్ రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్తుంది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఆధ్వర్యంలో పార్టీ పలు కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతోంది. ఇటీవల రాష్ట్రంలో బిజెపికి తృణమూల్ కాంగ్రెస్‌కు మధ్య జరిగిన పలు హింసాత్మక ఘటనలతో తృణమూల్ కాంగ్రెస్ నిత్యం వార్తల్లో ఉంటుంది. సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీలు ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో బిజెపి ఓటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి.ప్రభుత్వ వ్యతిరేకత ఓట్లు చీలకుండా ఉండాలని పొత్తుకు సిపిఐ(ఎం) చొరవ తీసుకుంటుంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకోవాలని దాదాపు నిర్ణయించిన సిపిఐ(ఎం)గ్రేటర్ త్రిపాలాండ్ డిమాండ్ చేస్తున్న 'తిప్రామోతా'తో కూడా జట్టుకట్టాలని భావిస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ తిప్రామోతాతో పొత్తుకు అయిష్టంగా ఉంది. బిజెపి ఓటమే లక్ష్యంగా సిపిఐ(ఎం) తిప్రామోతాతో పొత్తుకు సిద్ధమవుతోంది.గిరిజనప్రాంతాలతో కూడిన ప్రత్యేక రాష్ట్రడిమాండ్ చేస్తున్న తిప్రామోతా తమ డిమాండ్‌కు ఆమోదం తెలుపుతూ రాతపూర్వకంగా హామీ ఇచ్చే పార్టీతోనే పొత్తుపెట్టుకుంటామని బహిరంగంగా ప్రకటించింది.త్రిపుర రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలతోనే కాకుండా అసొం, మిజోరం రాష్ట్రాలతోపాటు బంగ్లాదేశ్ సరిహద్దులో నివసించే గిరిజనుల ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేక గిరిజన రాష్ట్రం ఏర్పాటుచేయాలని వీరి డిమాండ్.పొత్తుల సమీకరణాలతో బిజెపిని అడ్డుకోవచ్చని సిపిఐ(ఎం) భావిస్తుండగా, సిపిఐ(ఎం) కాంగ్రెస్ కూటమి ప్రత్యేక గిరిజన రాష్ట్రంకోరుతున్న తిప్రామోతాతో పొత్తు పెట్టుకుంటే గిరిజనేతర ప్రాంతాల్లో తమకు లాభంచేకూరుతుందని బిజెపి అంచనా వేస్తోంది.కేరళవంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో ముఖాముఖి తలపడుతున్న సిపిఐ(ఎం) త్రిపురలో పొత్తుపెట్టుకోవడాన్ని రాజకీయ అవకాశవాదంగా ప్రజల ముందుకు బిజెపి తీసుకెళ్తుంది. మరోవైపు తృణమూల్ పార్టీ విడిగాపోటీ చేస్తుండడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే జరగనున్న త్రిపుర ఎన్నికల తీర్పు దేశ రాజకీయాల్లో ప్రధానంగా బిజెపి వ్యతిరేక పొత్తుల సమీకరణాలకు నాంది పలికే అవకాశాలున్నాయి. ●

# నిర్వీర్యమవుతున్న విద్యావ్యవస్థ!


జి.అశోక్‌కుమార్

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం ఏర్పడినటువంటి వ్యవస్థ. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభుత్వాలను నిర్దేశించే నియంతలు కానీ అది ఎంతవరకు నిజం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం మన భారతదేశం. కానీ నిజానికి భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉందా! అంటే అది ఎవరి కోసం!భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లయినా సమస్య ప్రజలు ఇంకా చీకటి గదిలోనే, అరకొర ఆదాయంతో రోజువారీ జీవితాలను సాగదీస్తూ వస్తున్నారు. అయితే స్వతంత్ర్యం సిద్ధించింది ఎవరికీప్రజలకు లేకా పాలకులకా! దేశం మొత్తం అధమంలో 40.5శాతం కేవలం ఒక శాతం వ్యాపారం చేసే వారి దగ్గరే ఉంది. దీన్ని చూసి అర్థం చేసుకోవచ్చు మనదేశం ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో. అయితే స్వతంత్ర్యం సిద్ధించిన సమయంలో ఒక్క మహా మనిషి ఏమడంటే స్వతంత్రం రూపంలో అధికారం తెల్ల దొరలచేతుల నుండి నల్లదొరల చేతుల్లోకి మారుతుంది. అంతే కానీ పెద్దమార్పు సంభవించేదేమీలేదు. ఈ మాటలు ఇప్పటి పరిస్థితులకు సరిపోతాయి. ఇదంతా పక్కన పెడితే స్వతంత్ర్య నంతరం నుండి ఇప్పటివరకు ప్రభుత్వాలు మారుతూ వచ్చాయి. అయినా మనదేశ స్థితిగతులు మార్చింది అంతంత మాత్రమే. విద్యకు మాత్రమే దేనినైన మార్చగల శక్తి ఉంది. అలాంటి వ్యవస్థకు ప్రభుత్వాలు ఎంత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే అంత దేశం అభివృద్ధి చెందుతుంది. కానీ నిజానికి ప్రభుత్వాలు ఇలా చేయడం లేదు. భారతదేశంలో ఉన్న విద్యావ్యవస్థ ఒక వ్యక్తి మనుగడకు తోడ్పడడం చాలాకష్టం. అంతేకాకుండా ప్రభుత్వాలు ఈ విద్యావ్యవస్థను ఇంకా నిర్వీర్యం చేస్తున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం విద్యఅనేది ప్రతిపౌరుడి ప్రాథమిక హక్కు. కానీ అది ఇప్పుడు వ్యాపారం అయిపోయింది.అందువల్ల భారతదేశంలో నాణ్యమైన విద్య సామాన్యప్రజలకు అందుబాటులో లేదు.ప్రభుత్వం ప్రజలను ఎప్పుడూ విజ్ఞానవంతులనుచేయ్యదు. చేస్తున్నట్టు నటిస్తుంది అంతే. నిజంగా వారు జ్ఞానవంతులు. అయితే వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు. దానివల్ల ప్రభుత్వం మనుగడ కష్టమవుతుంది.అందువల్ల ప్రభుత్వాలు అలా చేయవు. ప్రజాస్వామ్యం అనేది భారతదేశంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎక్కువకాలం కొనసాగదు అనిపిస్తుంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలదే పైచేయి ఉండాలి.కానీ నాయకులది కాదు. కానీ ఇప్పుడున్న పరిస్థితులు దీనికిపూర్తిగా విరుద్ధంగాఉన్నాయి. ప్రజల్లో విజ్ఞానంకరవై అజ్ఞానంతో ఒకపార్టీపైన ఒక నాయకుడుపైన అభిమానం పెంచుకొని ఆ అభిమానం తలకెక్కి బానిసలుగా మారి వాళ్లు ఏదిచేసినా దానిని సమర్థిస్తూ వారిని వారు మోసం చేసుకుంటున్నారు. వీరు చేసే ఈ పనులు భావితరాలపైన ఏవిధంగా ప్రభావితం చూపుతాయో కనీసం అవగాహన ప్రజలకు లేదు.ప్రజలు బానిసత్వానికి అలవాటు పడ్డారు. అప్పుడేమో బ్రిటిష్‌వారికి ఇప్పుడేమో సొంత పార్టీలు అనుకుంటున్న ప్రభుత్వాలకు. ఒకచట్టం ప్రవేశపెట్టిన ఒక పథకం తెచ్చినా, చర్చ ఉండదు. బిల్లు ప్రవేశపెట్టే ప్రోటోకాల్ అసలు పాటించరు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎక్కువకాలం కొనసాగదని ఆనాడే బి.ఆర్ అంబేద్కర్ బిబిసికి ఇచ్చిన ఇంట ర్వ్యూలో అన్నారు. ఎందుకంటే దానికి ఎన్నికల పద్ధతి కారణం. అది ఎలావుంటే ప్రభుత్వాలు తమ అభ్యర్థులను ఎలా ఎంపిక చేస్తుందో ప్రజలకు తెలియదు.ఒకవేళ పార్టీలు తమ అభ్యర్థులను ఒక అసమర్థుడిని నిలబెట్టిన ప్రజలుపార్టీ గుర్తునుచూసి మాత్రమే ఓటువేస్తారుకానీ సమర్థవంతుడు కాదా అని ఎవ్వరూ చూడరు. పార్టీ ఎవరినైతే పోటీకి పంపుతుందో వారుమాత్రమే సరైన అభ్యర్థి అని ఓటు వేస్తారు.అలా అక్కడ గెలిచేది పార్టీయే కానీ అక్కడ పోటీ చేసిన వ్యక్తికాదు.అలాంటప్పుడు అతను పార్టీచెప్పిన పనులు మాత్రమే చేస్తాడు ప్రజలు చెప్పినవికావు. అలా ఈవిధంగా అసమర్థ రాజకీయ నేతలు దేశాన్ని ఏలుతున్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో అభ్యర్థి కన్నాపార్టీ ముఖ్యం. ఇలా జరగడం వల్ల అభ్యర్థి అర్హత నిర్ణయించడం లేదు. ఈ తంతుకు ఎప్పుడైతే స్వస్తి పలుకుతామో అప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. ●

# ప్రజాస్వామ్య పరిరక్షణకే ఓటు!

మిద్దె సురేష్

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ముఖ్యమైనది. 18 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుష తారతమ్య బేధం లేకుండా వయోజనులైన అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడం జరిగింది భారత రాజ్యాంగం. బ్రిటిష్ పరిపాలన కాలంలో తొలి విడతగా 1884లో స్థానిక సంస్థలకు, 1892లో ప్రాంతీయ మండలితోపాటు 1937లో ఎన్నికలను నిర్వహించారు. అయితే ఈ ఎన్నికల్లో కొంతమంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన వారిలో విద్యావంతులు, పన్ను చెల్లింపుదారులు, సంపన్నులు మాత్రమే ఉండేవారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 326 ప్రకారం దేశంలో 18ఏళ్ల నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించడం జరిగింది. 1950 జనవరి 25న కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2011 జనవరి 25నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రతియేడాది జరుపుకుంటారు. ఓటుహక్కుపై ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విద్యార్థులకు అవగాహనకై ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది. 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం ఇస్తుంది. కానీ ఓటు హక్కు నమోదుకు, ఓటు వినియోగించుకోవడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారని పలు నివేదికలు తెలుపుతున్నాయి. గతంలో ఓటరు అర్హత వయసు 21 ఏళ్లుకాగా దానిని 1988లో 18ఏళ్లకు తగ్గించారు. 1998 నాటి అరవై-మొదటి సవరణ బిల్లు భారతదేశంలో ఓటరు అర్హత వయస్సును తగ్గించింది. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ఏర్పాటు చేసిన సంస్థ,భారత ఎన్నికల సంఘం. ఈ కమిషన్ సుప్రీంకోర్టు వల్లనే, రాజ్యాంగం ఏర్పరచిన స్వతంత్ర వ్యవస్థ. ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఉండదు. భారత ఎన్నికల సంఘం ఓటరు నమోదుకు చాలాసందర్భాలలో అవకాశం ఇస్తుంది. అప్పుడు ఓటరు నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 25ని జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఇది కమిషన్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 25 జనవరి 2011న ప్రారంభమై ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం. ఈ మేరకు న్యాయ మంత్రిత్వశాఖ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని అప్పటి సమాచార, ప్రసార శాఖమంత్రి




నేడు జాతీయ ఓటరు దినోత్సవం

అంబికా సోనీ విలేకరులతో తెలిపారు.జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వసంస్థలు ర్యాలీలు నిర్వహిస్తాయి. మన దేశంలో ఎన్నికలపై యువతీ, యువకుల్లో ఆసక్తిని పెంచేందుకు 18ఏళ్ల దాటిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు యేటా జనవరి 25న జరుపుకుంటున్నదే జాతీయ ఓటర్ల దినోత్సవం. ఈ రోజున ఓటు ఎందుకు ఉపయోగించుకోవాలి? దాని గొప్పదనం ఏమిటి? ఓటు వేయకపోతే ఏం జరుగుతుంది? అనే అంశాలపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తాయి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు. ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఎన్నుకుంటారు. అందుకే దేశంలో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. తన ఓటు హక్కుతో నచ్చినవారిని అందలం ఎక్కించగలరు. నచ్చకపోతే పదవిలో నుంచి దింపేయగలరు. ఎంతో విలువైన ఈ ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం వంటిది. ప్రపంచంలో పేరుగడించిన వారు కూడా ప్రజావ్యతిరేక విధానాలు ప్రవేశపెడితే ఓటుతో ప్రభుత్వాలను పడగొట్టిన సందర్భాలు ఉన్నాయి. ప్రముఖులు నేనే గొప్ప నాకు ఎవ్వరూ పోటీ లేరని ప్రగల్భాలు పలికిన నేతలు ప్రజావ్యతిరేక ఓటుతో ఓటమి పాలైన ఘటనలు చూశాం. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రధానమైనది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే వజ్రాయుధాన్ని మనకు భారతరాజ్యాంగం మనకు కల్పించింది. ఓటుహక్కు ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవచ్చు. ఎంతో విలువైన ఓటుహక్కును అందరికీ కల్పించేందుకుగాను యేటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం మనది. భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజైన 1950 జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 2011 నుంచి యేటా ఒక్కో నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు.గతేడాది 11వ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన అంశాలు ప్రధానంగా ' మా ఓటర్లను శక్తివంతం చేయడం, అప్రమత్తంగా, సురక్షితంగా సమాచారం ఇవ్వడం' అనేనినాదంతో జరుపుకున్నాం. నిత్యం అవినీతి, కుళ్లు రాజకీయాలను చూసే యువతకు ఓటు పట్ల ఆసక్తి తగ్గుతోంది. నేను ఒక్కన్ని ఓటువేయకపోతే ఏమవుతుంది, ఏంకాదులే అని చాలామంది ఆలోచిస్తున్నారు. నీటి చుక్కలన్నీ కలిస్తేనే కదా సముద్రం అలాగే అందరూ ఓటు వేసినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది. అంతేకాదు ఓటు వేయడం మన బాధ్యత. ప్రభుత్వాన్ని ధైర్యంగా ప్రశ్నించగలం. నడిరోడ్డున నిలబెట్టి నిలదీయగలం అని గ్రామీణ ప్రాంతాల వారు ఎక్కువగా నమ్ముతారు. ఏ ఎన్నికలు వచ్చినా ఓటు వేయడానికి ముందుకు వస్తున్నారు.ఓటు వేయకపోవడం అంటే పోరాటంకాదు లొంగిపోవడమే - కీత్‌ఎల్లిసన్. ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభుత్వాలను తిరిగి ఇంటికి పంపగల శక్తి ఓటర్లకు ఉంది. ఈ యేడాది 12వ జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నాం. ●

06ATP25_06ATP25.qxd 24-01-2023 PM 10:57 Page 1



## పైపులైను పరిశీలించిన సబ్ కలెక్టర్



భూములను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

**గుడిబండ, జనవరి 24 ప్రభాతవార్త**

గుడిబండ మండలంలోని రాళ్లపల్లి పిలేనహల్లి గ్రామ పంచాయితీ పరిధిలో కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా హేమావతి డ్యామ్ నుంచి పావగడ నియోజక వర్గంలోని చెరువులకు వెళ్లే నీటికి సంబంధించి నీటి పైప్‌లైన్ వెళ్తున్న భూములను పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ పరిశీలించారు. అదే విధంగా రాళ్లపల్లి జమ్మలబండ గ్రామ సచివాలయాలకు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తదనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ తహశీల్దారు నాగభూషణం, ఏఎస్ఐ చంద్రశేఖర్, మండల సర్వేయర్ పుట్టరాజు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మహ్మద్ బిలాల్, కానిస్టేబుల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్రకు ఘన నివాళి



నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త**

పట్టణంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 18వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరిలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ శ్రీశైలం దేవాలయం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్‌జి శివశంకర్, మాజీ లీడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, మాజీ మండల కన్వీనర్ పాలబండ్ల తిప్పారెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసిలు హనుమప్ప, కోడిపల్లి రామాంజినేయులు, మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డి, గడ్డం రామాంజినేయులు, మల్లిపల్లి నారాయణ, ఇటుకల రామాంజినేయులు, బండి గోపాల్, చంద్ర, మునీర్, యర్రంపల్లి సత్తి, దాసరి గోపి, మాగం ఈరన్న, గుద్దిళ్ల మాబు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి వేడుకలు**



వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

ఎన్టీఆర్ భవన్‌లో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు సూచన మేరకు ఫ్యాక్షనిజం పడగలో సామాన్యుల బతుకులు ఛిద్రమైపోతున్న వేళ.. పేదల పక్షాన నిలిచి పీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను ప్రసాదించిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి రామరాజు, జిల్లా కార్యదర్శి అండ్ క్లస్టర్-6 ఇన్‌చార్జ్ మురళీ, పట్టణ ప్రధాన కార్యదర్శి బిక్కి గోవిందరాజులు, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, సీనియర్ నాయకులు కిష్టప్ప, మాజీ సర్పంచు గంగన్న, మాజీ ఎంపిటిసి రాయుడు, జిల్లా వడ్డెర్ల సంఘం ఉపాధ్యక్షులు వడ్డే నాగరాజు, గ్రామ కమిటీ కన్వీనర్‌లు మొద్దుల వెంకటేషులు, రాజశేఖర్, రోషన్, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి ఎరుకుల హరి, పెద్దన్న, మాజీ డీలర్ బాబా, మంజునాథ్, భట్టు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ

**బెలుగుప్ప, జనవరి 24 ప్రభాతవార్త**



మధ్యాహ్నం భోజనం డస్ట్ బిన్‌లలోకి వేస్తున్న దృశ్యం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల జనసేన నాయకులు అకస్మాత్తుగా మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఈ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగా చేయడం లేదని, పిల్లల ద్వారా సమాచారం తెలుసుకున్నారు. తాగునీరు కూడా కల్పించడం లేదని, రెండు సంవత్సరాల నుంచి వాటర్‌ప్లాంట్‌నిర్మిస్తున్నామని చెప్పి నిర్మించకుండా కాలయాపన చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయులుకి ఎన్నిసార్లు విన్నవించినా కూడా పట్టించుకోవడం లేదు. దీనిపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని, ఎఐఎస్‌ఎఫ్ కార్యదర్శి రాజేష్, మండల అధ్యక్షులు కాశిం శెట్టి సుధీర్, తిప్పయ్య, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల భద్రతపై అవగాహన సదస్సు

**బెలుగుప్ప, జనవరి 24 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎస్ఐ రామకృష్ణయ్య

బెలుగుప్ప మండల కేంద్రంలో, బెలుగుప్ప గ్రామ పోలీసుస్టేషన్‌లో మంగళవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం, మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ కె.రామకృష్ణల ఆధ్వర్యంలో రహదారి భద్రత వారోత్సవాల అవగాహన సదస్సును మండలంలోని గ్రామ ప్రజలకు తెలియజేస్తూ కారు నడిపే వారు షీటు బెల్టు ధరించాలని, మోటారు సైకిల్ ఉన్న వారు హెల్మెట్ ధరిచాలని, ఆటోలో ప్రయాణించే వారు ఆరు మంది మాత్రమే కూర్చోవాలని, ఎక్కువ మంది ఎక్కితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో, కారు, లారీ, బస్సు, లారీ నడిపేవారు మధ్యం సేవించి వాహనాలు నడుపరాదని, కొంత మంది ఆటో డ్రైవర్లు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు డ్రైవర్ అదుపు తప్పి పడటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, అందువల్ల డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడరాదని తెలిపారు. రాబోయే రోజుల్లో ద్విచ క్ర వాహనాలునడిపే వారు హెల్మెట్‌కు కూడా ఫైన్ వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామదాసు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్‌లో జాతీయ స్థాయికి ఎంపికైనవిద్యార్థి వి.లసిత్

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త**

శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి విద్యార్థి వి.లసిత్ సిద్దార్థ స్కూల్ గేమ్స్‌లో ఫుట్‌బాల్ ఆటలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాడు. కావున శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి చేతులమీదుగా సర్టిఫికెట్ మెడల్ అందజేసి విద్యార్థిని అభినందించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్, డీన్ తిప్పారెడ్డి, ప్రైమరీ ఇన్‌చార్జ్ లీలావతి, నాగవేణి, పిఈటిలు అశోక్, హరి పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ఏజీఎం

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన వ్యక్తి ఎన్టీఆర్

**గుడిబండ, జనవరి 24 ప్రభాతవార్త**



డాక్టర్ శ్రీనివాసమూర్తి

ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం అహర్నిశలు శ్రమించి తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్రంలో తొమ్మిది నెలలకే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనని, అలాగే రాష్ట్ర ప్రజలు సౌకరార్యర్థం మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పరిపాలన అందించిన ఘనత ఎన్టీఆర్‌దేనని కొనియాడారు. రాష్ట్ర ప్రజలకు కూడు గూడ గుడ్డ అందించాలనే లక్ష్యంతో సేవలందించిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావుని తెలిపారు. ఆయన స్థాపించిన పార్టీని మరొకసారి అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని కాపాడుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు.

## సచివాలయ కన్వీనర్‌ను మార్చాలి

**గుడిబండ, జనవరి 24 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న వైకాపా నాయకులు

మండల కేంద్రంలో వైకాపా సచివాలయ కన్వీనర్‌ను మార్చాలంటూ స్థానిక వైకాపా నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా మాజీ ఎంపిపి ఎల్కే నరసింహప్ప మాట్లాడుతూ.. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతుంటే వాటిని ప్రజలకు వివరించడంలో నియోజకవర్గంలో పెద్దలు విఫలమవుతున్నారని, అలాగే వైకాపా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను కాదని తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారికి సచివాలయ కన్వీనర్ పదవిని కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌కె నరసింహప్ప, గుడ్డదహళ్లి నాగరాజు, రాజు, శివన్న, బన్నీ, శ్యామున్నీర్, రంగదామప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పొడిగింపు హర్షణీయం

**గుడిబండ, జనవరి 24 ప్రభాతవార్త**



జడ్పిటిసి భూతరాజు

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గడువును మరో పది సంవత్సరాలు పొడిగించడం పట్ల గుడిబండ జడ్పిటిసి భూతరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పొడిగింపుతో దళిత గిరిజన కులాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని అదే విధంగా దళిత గిరిజన కులాల వారికి లబ్ది చేకూరుతుందని, కావున ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## ముగిసిన చెరువు వేలంపాట

**గుడిబండ, జనవరి 24 ప్రభాతవార్త**



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ మండల పరిధిలోని కొంకల్లు గ్రామ చెరువులో చేపల పెంపకానికి సర్పంచు కవితా ఓబన్న ఈఓఆర్డి నాగరాజునాయక్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో కొంకల్లు గ్రామానికి చెందిన శివరాజ్ అనే వ్యక్తి అత్యధికంగా 2 లక్షల 61 వేల రూపాయలకు వేలంపాటు పాడి చెరువును దక్కించుకొన్నాడు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమేష్, సచివాలయ కన్వీనర్ శివకుమార్, వైస్ సర్పంచు సోమశేఖర్, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## లైటింగ్ స్తంభం కోసం వినతి

**బ్రహ్మసముద్రం జనవరి 24 ప్రభాతవార్త**



వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

మండల కేంద్రంలోని స్తానిక సర్కిల్ లో లైటింగ్ ఏర్పాటు కోసం అనుమతి మంజూరు చేయాలని గ్రామస్తులు పంచాయితీ కార్యదర్శికి వినతీ పత్రం అందించారు. రాత్రిపూట బస్టాండ్‌లో చీకటితో ప్రజలు ఇబ్బదులు ఏదుర్కోంటున్న పరిస్థితిని గమనించిన ప్రజలు ప్రజలంతా చందారూపంలో 2 లక్షలా 30 వేలతో లైటింగ్ స్థంభం ఏర్పాటు చేయడానికి అనుమతి మంజూరు చేయాలని ప్రజలు వినతీ పత్రం అందించారు

## మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల ఔదార్యం

**ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దక్షిణ భారత దేశంలోనే రెండవదిగా చెప్పబడుతున్న బూదగవి గ్రామంలోని శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయంలో రథసప్తమి పర్వదిన వేడుకలకు వచ్చే భక్తులకు అన్న ప్రసాదం అందించడానికిగాను ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ 5 క్వింటాళ్ల బియ్యం అందించి తన ఔదార్యాన్ని మరొకమారు చాటుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ యం.నరసింహులు, గ్రామ పెద్దలు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణను కలిసి ఈనెల 27, 28 తేదీల్లో అరుణయాగం, రథసప్తమి వేడుకలకు విచ్చేయాలని ఆహ్వానించగా ఆయన ఈమేరకు అన్నప్రసాదానికి బియ్యం వితరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవిమఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, గ్రామ పెద్దలు ధనుంజయ, వడ్డే ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి

**-చిన్నముష్టూరు ఎంపీయుపీ పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం**

**ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త**

సమాజంలో బాలికల సంరక్షణకు ప్రతిఒక్కరూ అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని చిన్నముష్టూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ, ట్రిపుల్ యిఐయి శాఖాధిపతి వై.సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేష్‌నాయక్ పేర్కొన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం యం.విజయలక్ష్మి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించి బాలికల ఆరోగ్యం, విద్య, హక్కులు, సంరక్షణ, సమానత్వం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండటానికి పాటించాల్సిన నియమాలను వివరిస్తూ వ్యాయామం, నడక పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి వారిలో నూతనుత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, బాలకృష్ణ, రాజశేఖర్, ఆదిమూర్తి, సుశీల, సదాశివ, శ్వేతపద్మిని, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చింతచెట్ల వేలంపాటు

**గుడిబండ, జనవరి 24 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని కొంకల్లు గ్రామ పంచాయితీలో మేకలగట్ట చిన్నకుంట చెరువు, చింతతోపు వేలంపాటను బుధవారం నిర్వహిస్తున్నట్లు మండల ఈఓఆర్డి నాగరాజునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచు కవిత ఓబన్న ఆధ్వర్యంలో బుధవారం మేకలగ్గ గ్రామ చెరువు, చింతచెట్లను వేలం వేస్తున్నామని, వేలంపాటలో పాల్గొనాలనే వ్యక్తులు గ్రామ పంచాయితీకి ఎటువంటి బకాయిలు ఉడరాదని, పంచాయితీ వారి షరతులకు లోబడి వేలంపాట నిర్వహించబడుతుందని, 5 వేల రూపాయలు ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

## విశాఖ ఉక్కును కాపాడుకుందాం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్**



రిలేదీక్షలో మాట్లాడుతున్న జాఫర్

**గుంతకల్లు టౌన్, జనవరి 24 ప్రభాతవార్త**

ఐక్యంగా ఉద్యమించి విశాఖ ఉక్కును కాపాడుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు. 32 మంది బలిదానాలతో పాటు ఎందరో త్యాగాల ఫలితమే విశాఖ ఉక్కు అని దానిని ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై వుందన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన రిలేనిరాహారదీక్షలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి గోపినాథ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25న కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే 30న లక్ష మందికి మహాగర్జన కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు పేరొ న్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం సరికాదన్నారు. దాదాపు 2 లక్షల నుండి 3 లక్షల రూపాయల విలువ చేసే ఆస్తులు విశాఖ ఉక్కు సొంతమన్నారు. వాటిని కేంద్ర ప్రభుత్వం కేవలం 20 వేల కోట్ల రూపాయలకు ఆదానీకి అమ్మడానికి పూనుకోవడం దుర్మార్గమైన చర్యన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అందరూ కలిసి కట్టుగా వచ్చి విశాఖ ఉక్కును కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, నాయకులు మహేష్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలపై అవగాహన సదస్సు

**గుంతకల్లు టౌన్, జనవరి 24 ప్రభాతవార్త**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సురేష్

మండలంలోని పాతకొత్తచెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రూరల్ ఎస్ఐ సురేష్ హాజరై మాట్లాడారు. పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ కొంతమంది విద్యార్థుల్లో ఆందోళన వుంటుందన్నారు. పాఠాలు ఎప్పటికప్పుడు శ్రద్ధగా విని చదువుకోగలిగితే అద్భుత ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రధానంగా విద్యార్థులు సెల్‌ఫోన్లు, టివిలు, సినిమాలకు దూరంగా వుంటూ చదువులపై దృష్టి సారించి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్, పాఠశాల హెచ్‌ఎం గ్రేస్‌మేరీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమార్కండేయస్వామి జయంతి



శ్రీ మార్కండేయ స్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 24 ప్రభాతవార్త**

పట్టణంలో మంగళవారం పద్మశాలీయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీమార్కండేయ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ వెళ్లే రహదారిలోని ఆలయంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. అదేవిధంగా ఆసంఘం అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో గణపతిహోమం, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణ, శివశంకర్, వెంకటేష్, నాగరాజు, పార్థసారధి, చలపతి, తిమ్మప్ప, మనోహర్, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరారెడ్డి వర్ధంతి వేడుకలు



వీరారెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 24 ప్రభాతవార్త**

పట్టణంలో మంగళవారం మాజీ సమితి అధ్యక్షులు కామ్రెడ్ వీరారెడ్డి 18వ వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెడ్‌వీరారెడ్డికాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల పక్షాన చేసిన పోరాటాలు, సమితి అధ్యక్షునిగా చేసిన అభివృద్ధి పనుల గురించి వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నిర్మల, మండల కార్యదర్శి రామకృష్ణ, నాయకులు మల్లికార్జున, కవిత, రేణుక, మల్లేష్, మున్నీ, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్మశానాల నడుమ స్థలం ఇచ్చి ఇళ్లు కట్టుకోమంటే ఎలా ?

**-గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలి: సిపిఐ నాయకులు**

**విడపనకల్లు, జనవరి 24 ప్రభాతవార్త**



స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

మండలంలోని విడపనకల్లు, వి.కొత్తకోట గ్రామాల్లోని జగనన్న కాలనీల లేఅవుట్లను సిపిఐ నాయకులు, ఎఐటియుసి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చెన్నరాయుడు, మండల కార్యదర్శి రమేష్, రైతు సంఘం నాయకులు నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెన్నరాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేసి 2 సంవత్సరాలు గడుస్తున్నా నేటికి లబ్దిదారులు గృహ నిర్మాణాలకు సిద్ధపడకపోవడానికి కారణాలు ఏమిటో తెలుసుకోకుండా ఉగాది నాటికి గృహాలు పూర్తి చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా వుందన్నారు. స్మశానాల నడుమ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించుకోండని అంటే ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. అభివృద్ధి లేని చోట పట్టాలు ఇవ్వగా ఒక్క ఇంటి నిర్మాణానికి కూడా లబ్దిదారులు ఎవరు ముందుకు రాలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గుంతకల్లు వెళ్లే రహదారిలో ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో 12 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆ భూమిలో జగనన్న కాలనీలకు స్థలం కేటాయించి పేదలకు ఒక్కొక్కరికి మూడు సెంట్ల స్థలాన్ని కేటాయించి పట్టాలు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని లబ్దిదారులకు 5 లక్షల రూపాయల చొప్పున నిధులు కేటాయించాలన్నారు. కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన నవరత్నాలు అమలు అస్తవ్యస్తంగా మారిందన్నారు. అర్హులైన పేదలందరికి పక్కా గృహాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోతే లబ్దిదారులతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

## పర్యవేక్షణ పేర్లతో వేధింపులు ఆపండి

**-ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్‌వాడీల ధర్నా**

**-సెంటర్ అద్దెలు పూర్తిగా చెల్లించి కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలని డిమాండ్**



ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

**ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త**

ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన ఫేస్ యాప్ హాజరు నిబంధనలు రద్దు చేయాలని పర్యవేక్షణ పేర్లతో వేధింపులు ఆపాలన్న తదితర డిమాండ్లలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో మంగళవారం అంగన్‌వాడీలు పట్టణంలోని ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎన్.విజయ, కె.ధనలక్ష్మి, పి.అరుణ కాంతమ్మ, కె.దుర్గాదేవి, సీఐటీయు నాయకులు రంగారెడ్డి, జ్ఞానమూర్తి తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పనిచేయడంలేదని, అందులో యాప్స్ ఓపెన్ కావని, ఫేస్ యాప్ హాజరు వేయడం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వం కేటాయించిన సెంటర్ అద్దెలు పూర్తిగా చెల్లించాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, 2017 నుంచి పెండింగ్‌లోవున్న టీఏ బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.జయమ్మ, బి.లోకమ్మ, ఎస్.స్వర్ణలత, జి.రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తూ ప్రయాణించండి

**-మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రాజబాబు, యుపీఎస్ సీఐ వి.హరినాథ్**

**ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంవీఐ ఎన్.రాజబాబు

వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించి గమ్య స్థానాలకు చేరుకోవాలని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రాజబాబు, ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అధ్యక్షతన జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరుగగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ది ్వచక్రవాహనంలో ప్రయాణించే సమయంలో తలపై హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని, కార్లు, ఇతరత్రా వాహనాల్లో ప్రయాణించే సమయంలో సీటు బెల్టు పెట్టుకోవాలని, ఎల్లపుడూ రోడ్డు యొక్క ఎడమ వైపున డ్రైవ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా॥ఎన్.కె.అరుణజ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, డా॥పి.రమేష్‌బాబు, వి.గోపి. యు.సీతా రామగుప్త, బి.రామాంజినేయులు, డి.ప్రభాకర్, ప్రశాంత్, యం.రమేష్, కానిస్టేబుల్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థిని ఆత్మహత్య

**ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకొన్న కవిత

మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన మహాత్మా డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ ఫైనల్ ఇయర్ చదువుతున్న బోయ కవిత (20) ఎలుకల మందు తిని ఆత్మహత్య చేసుకుంది. అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్న రమేష్, సరస్వతి దంపతుల కుమార్తె అయిన కవితకు ఫైనల్ ఇయర్ పూర్తి కాగానే పెళ్లి చేస్తామని తల్లిదండ్రులు చెప్పినట్లు తెలిసింది. తాను పీజీ చేస్తానని ఇప్పుడే పెళ్లి చేసుకోనని విద్యార్థిని కవిత తల్లిదండ్రులకు చెప్పగా కూలీనాలీ చేసుకునే వారమైన తాము ఇక పైచదువులు చదివించలేమని చెప్పడంతో మనస్థాపానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే సోమవారం మధ్యాన్నం ఇంట్లో ఎలుకల మందు తిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా ఉరవకొండలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందగా పోలీసులు కేసు నమోదు చేసుకొని శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## బాలికా విద్యకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలి

**-రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని**

**ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ పావని

ప్రతిఒక్కరూ బాలికల విద్యను ప్రోత్సహించి వారి బంగారు భవిశత్తుకు బాటలు వేయాలని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మంగళవారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశస్థకుమారి అధ్యక్షతన జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ బాలికల హక్కుల పరిరక్షణ, వారి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని, నిత్యం పోషకాహారం భుజించాలని ఆరోగ్యం బాగుంటేనే చదువు బాగుంటుందని గుర్తుంచుకోవాలని సూచించారు. ఏదైనా సమస్యలు ఎదురైతే 1098 ఛైల్డ్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్ శ్రీధర్‌మూర్తి, ఎంఎల్‌హెచ్‌పీ హిమబిందు, సీఓ భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల ఉద్యోగాల భర్తీకు ఇంటర్వ్యూలు

**-16 ఉద్యోగాలకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు 40 మంది హాజరు**

**ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త**



రాత పరీక్షకు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని స్థానిక 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో మంగళవారం ఆశా ఉద్యోగాల భర్తీకు అభ్యర్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు జరిగాయి. అభ్యర్థులను నియామకపు కమిటీ ఛైర్‌పర్సన్, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, డాక్టర్ వినిత, లయన్స్‌క్లబ్ జిల్లా ఛైర్మెన్ టి.గణేష్‌బాబు, మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మినాయక్‌ల బృందం ఇంటర్వ్యూలు నిర్వహించింది. అంతకు ముందు అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించారు. పట్టణంలోని 5 సచివాలయాల పరిధిలో 16 ఆశా వర్కర్ల పోస్టులు మంజూరుకాగా 52 మంది దరఖాస్తు చేసుకున్నారని అందులో వివిధ కారణాలతో 8 దరఖాస్తులను తిరస్కరించగా మిగిలిన 44 మందిలో 40 మంది మాత్రమే ఇంటర్వ్యూ, రాత పరీక్షలకు హాజరయ్యారని ఎంపిక కమిటీ తెలిపింది. మంజూరు అయిన పోస్టుల్లో సచివాలయం-1కు మూడు పోస్టులు, సచివాలయం-2కు మూడు పోస్టులు, సచివాలయం-3కు ఆరు పోస్టులు, సచివాలయం-4కు రెండు పోస్టులు, సచివాలయం-5కు రెండు పోస్టులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కార్యకర్తలు నిమ్మల వెంకటేష్, మోతిలాల్‌నాయక్, సచివాలయం ఆరోగ్య కార్యకర్తలు సుభాషిణి, మాలశ్రీ, అర్చన, సుమలత, లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

